కందులు ఎకరానికి 5క్వింటాళ్లు కొనాలి

రైతులతో మాట్లాడుతున్న అధికారులు

- **కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎన్‌సీసీఎఫ్**

అలంపూర్, ఫిబ్రవరి 7 : కందుల కొనుగోలు కేంద్రాల్లో రైతుల అభీష్టం మేరకు కందులు కొనుగోలు చేస్తామని ఎన్‌సీసీఎఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారి రవిచంద్ర అన్నారు. శుక్రవారం ఉండవెల్లి వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఎకరానికి 3 క్వింటాళ్లు ఖరీదు చేస్తే రైతులు నష్టపోతామని, కనీసం 5 క్వింటా కొనాలని అధికారి దృష్టికి తీసుకెళ్లారు. వారు సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులకు నివేదిక పంపి నిర్ణయం తీసుకుంటామని వారు హామీఇచ్చారు. కార్యక్రమంలో ఎన్‌సీసీఎఫ్ అధికారులు విజయ్, మహాత్మా, జిల్లాఅధికారి నగేశ్, పీఏసీసీఎస్ సీఈవో కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలి

పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో సిద్ధప్ప

ఇటిక్యాల, ఫిబ్రవరి 7 : వైద్యసిబ్బంది సరైన సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందిచేలా కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప సూచించారు. పీహెచ్‌సీని ఆయన శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, ల్యాబోరేటరీ, కాన్పుల వార్డులను ఆయన పరిశీలించారు. ఈనెల 10వతేదీన పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేయాలన్నారు. ఆ రోజు తప్పిపోయిన వారికి 17న మాత్రలను పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో తిరుమల్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్‌రెడ్డి, మండల వైద్యాధికారి రాధిక పాల్గొన్నారు.

బోధనలో మార్పులు రావాలి

గద్వాల టౌన్, ఫిబ్రవరి 7 : బోధన విధానంలో మార్పులు రావాలని జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త ఏస్తెరురాణి సూచించారు. ఇంటారాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డు ఉపయోగంపై శుక్రవారం జిల్లా కేంద్రంలో అభ్యసన పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్త సాంకేతిక విధానాలను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. నూతన విద్యాబోధనకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని చెప్పారు. అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోర్సు డైరెక్టర్లు జహీరుద్దీన్, వెంకటనర్సయ్య, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింట్ తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండలం, పాల్వాయి గ్రామంలోని, సర్వే నం. 574/1లో ఎక.2-36 గుంటలు విస్తీర్ణం, భూమి, సర్వే నం. 572/2లో ఎక 2-36 గుంటలు విస్తీర్ణం, భూమి, సర్వే నం. 573/3లో ఎక 2-37 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 574/4లో ఎక 1-23 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 575/ఖలో ఎక 2-02 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 576/క1లో ఎక 0-07 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 573/ఖ/1/1లో ఎక 1-28 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 583/1/1లో ఎక 1-28 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 583/2/1లో ఎక 1-29 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 583/3/1లో ఎక 1-27 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 583/4/1లో ఎక 1-28 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 583/5/1లో ఎక 1-29 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 583/6/1లో ఎక 2-18 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 584/1లో ఎక 2-18 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 584/2లో ఎక 2-18 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 583/3లో ఎక 2-19 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 584/4లో ఎక 2-19 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 584/5లో ఎక 2-18 గుంటలు విస్తీర్ణం భూమి. మొత్తం 40-17 గుంటలు విస్తీర్ణం (షెడ్యూల్ ఆస్తి) **సరిహద్దులు తూర్పు:** రోడ్, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: రోడ్, దక్షిణం: చంద్రశేఖరయ్య మరియు ఇతరుల భూమి వంటి హద్దుల గల భూమిని కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు.
దాని చట్టబద్ధమైన యజమాని స్వాధీనదారు నుండి M/s Talettutayi సోలార్ వన్ ప్రైవేట్ లిమిటెడ్, CIN నం. U74999HR 2014 PTC 053491 జాయింట్ సబ్-రిజిస్ట్రార్, మహబూబ్‌నగర్ వద్ద రిజిస్టర్ అయిన రిజిస్టర్ సేల్ డీడ్ నం. 8011/2015 మరియు SRO గద్వాల్ వద్ద రిజిస్టర్ అయిన సేల్ డీడ్ నం. 1892/2016 ద్వారా షెడ్యూల్ ఆస్తిని పొందారు, యజమాని మరియు మరియు స్వాధీనదారుచే ప్రాతినిధ్యం వహించబడుతుంది. సదరు ఆస్తిపై ఎలాంటి లిటిగేషన్, తనఖా, చార్జ్ మైనర్ ప్రయోజనం, రుణభారాలు లేవు.
దీనికి సంబంధించి ఎవరేని వ్యక్తి/లు, ఆర్థిక సంస్థలు, జాతీయ బ్యాంకులు సదరు షెడ్యూలు ఆస్తికి సంబంధించి హక్కు, క్లెయిమ్ లేదా ప్రయోజనం లేదా సదరు విక్రయదారుపై లేదా సదరు లావాదేవీపై ఏదేని అభ్యంతరం కలిగి ఉన్నచో అతని/ఆమె/వారి క్లెయిమ్‌ను వ్యక్తిపరచే డాక్యుమెంటరీ రుజువుతో ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి పదిహేను (15) రోజుల్లోగా దిగువ సంతకందారును సంప్రదించండి. పదిహేను రోజుల కాలవ్యవధి ఆ తర్వాత ఎలాంటి క్లెయిం అనుమతించబడదు మరియు సదరు ఆస్తిపై ఎలాంటి రుణభారాలు, చార్జెస్, లిటిగేషన్లు లేవని భావించి సదరు అమ్మకం లావాదేవీతో ముందుకు సాగుతారు.
సం/- **సంతోష్ జాదవ్**, అడ్వకేట్
ఫ్లాట్ నం. 101, బంజారా ప్రశాంత్ అపార్టమెంట్స్, రోడ్ నం.12, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500034. మొబైల్: 9866605055, ఇమెయిల్: sjalawyers@gmail.com

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింట్ తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండలం, పాల్వాయి గ్రామంలోని, సర్వే నం. 576ఖ/1/2లో ఎక. 1-38 గుంటలు విస్తీర్ణం, భూమి, సర్వే నం. 580/కలో ఎక 3-08 గుంటలు విస్తీర్ణం, భూమి, సర్వే నం. 580/ఖలో ఎక 3-08 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 580/గలో ఎక 3-07 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 580/ఘలో ఎక 3-07 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 580/ఘ1లో ఎక 3-07 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 580/ఘ2లో ఎక 3-08 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 581/1/1లో ఎక 1-29 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 581/2/1లో ఎక 1-28 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 581/3/1లో ఎక 1-30 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 581/4/1లో ఎక 1-29 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 581/5/1లో ఎక 1-29 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 581/6/1లో ఎక 1-29 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 582/1/1లో ఎక 1-20 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 582/2/1లో ఎక 1-20 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 582/3/1లో ఎక 1-20 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 582/4/1లో ఎక 1-20 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 582/5/1లో ఎక 1-20 గుంటలు విస్తీర్ణం భూమి. సర్వే నం. 582/6/1లో ఎక 1-20 గుంటలు విస్తీర్ణం భూమి. మొత్తం ఎక. 40-17 గుంటలు విస్తీర్ణం (షెడ్యూల్ ఆస్తి) **సరిహద్దులు తూర్పు:** రోడ్, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: రోడ్, దక్షిణం: చంద్రశేఖరయ్య మరియు ఇతరుల భూమి వంటి హద్దుల గల భూమిని కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు. దాని చట్టబద్ధమైన యజమాని స్వాధీనదారు నుండి M/s NV VOGT సోలార్ వన్ ప్రైవేట్ లిమిటెడ్, CIN నం. U40106DL2013 FTC 248850 (M/s Tallettutayi సోలార్ ప్రాజెక్ట్స్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు పేరు మార్చబడినది), జాయింట్ సబ్-రిజిస్ట్రార్ మహబూబ్‌నగర్ (RO) వద్ద రిజిస్టర్ అయిన, రిజిస్టర్ సేల్ డీడ్ నం. 8012/2015 ద్వారా షెడ్యూల్ ఆస్తి సేకరించబడినది. సదరు యజమాని మరియు స్వాధీనదారుచే ప్రాతినిధ్యం వహించబడుతుంది. సదరు ఆస్తిపై ఎలాంటి లిటిగేషన్, తనఖా, చార్జ్ మైనర్ ప్రయోజనం, రుణభారాలు లేవు.
దీనికి సంబంధించి ఎవరేని వ్యక్తి/లు, ఆర్థిక సంస్థలు, జాతీయ బ్యాంకులు సదరు షెడ్యూలు ఆస్తికి సంబంధించి హక్కు, క్లెయిమ్ లేదా ప్రయోజనం లేదా సదరు విక్రయదారుపై లేదా సదరు లావాదేవీపై ఏదేని అభ్యంతరం కలిగి ఉన్నచో అతని/ఆమె/వారి క్లెయిమ్‌ను వ్యక్తిపరచే డాక్యుమెంటరీ రుజువుతో ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి పదిహేను(15) రోజుల్లోగా దిగువ సంతకందారును సంప్రదించండి. పదిహేను రోజుల కాలవ్యవధి ఆ తర్వాత ఎలాంటి క్లెయిం అనుమతించబడదు మరియు సదరు ఆస్తిపై ఎలాంటి రుణభారాలు, చార్జెస్, లిటిగేషన్లు లేవని భావించి సదరు అమ్మకం లావాదేవీతో ముందుకు సాగుతారు.
సం/- **సంతోష్ జాదవ్**, అడ్వకేట్
ఫ్లాట్ నం. 101, బంజారా ప్రశాంత్ అపార్టమెంట్స్, రోడ్ నం.12, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500034. మొబైల్: 9866605055, ఇమెయిల్: sjalawyers@gmail.com

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PM సూర్యఘర్
★ 78000/- రూ॥ల సబ్సిడీ, 360 యూనిట్లు నెలకు ఫ్రీ, SBI లోన్ సౌకర్యం కలదు. మిగతా వివరాలకు సం॥ప్రు॥ NEW PLANER POWER SOLUSIONS, Newtown, Mahabubnagar. Cell:8686166354, 7842520780.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

- **గద్వాల జిల్లా సివిల్‌జడ్జి గంటకవిత**

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా జడ్జి గంటకవిత

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 7 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాకారం చేసుకోవాని గద్వాల జిల్లా జడ్జి గంటకవిత అన్నారు. ఈ సందర్భంగా బీచుపల్లి గురుకుల పాఠశాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు చట్టాల అవగాహన కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ.. ప్రతివిద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని, రాజ్యాంగ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోక్సోచట్టం, సమాచార హక్కు చట్టం, సైబర్‌నేరాల, అసాంఘిక కార్యకలాపాలపై తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టెండర్లకు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 7 : వనపర్తి డిపోపరిధిలోని పెబ్బేర్, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత బస్‌స్టేషన్ల పరిధి ప్రాంతాల్లో దుకాణ సముదాయాల నిర్వహణ కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు. మ్యాన్‌వల్ టెండర్లు కొత్తకోట, ఆత్మకూర్, యాక్షన్ టెండర్లు వనపర్తి, కొత్తకోట పరిధిలో ఉన్నాయని చెప్పారు. పూర్తిచేసిన ఫారమ్‌ను ఈ నెల 21లోగా మహబూబ్‌నగర్ రీజినల్ కార్యాలయంలో టెండర్‌బాక్సులో వేయాలన్నారు. ఈనెల 6నుంచి టెండర్ ఫారమ్‌లు అందుబాటులో ఉన్నాయని, 18న టెండర్లు మధ్యాహ్నం 3.00 గంటలకు ఓపెన్ చేస్తామని తెలిపారు. ఇతర వివరాలకు 9949226289, 9494019474, 7382829092 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

పాఠశాలకు టీవీ వితరణ

టీవీని వితరణ చేస్తున్న సంస్థ సభ్యులు

పెద్దమండడి, ఫిబ్రవరి 7 : మండలంలోని మద్దిగట్ల ప్రాథమిక పాఠశాలకు విజన్ మేకర్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌ఈడీ టీవీని శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో బాణంవిష్ణు హాజరై మాట్లాడుతూ.. మనబడి మన బాధ్యత నినాదంతో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విజన్ మేకర్స్ అసోసియేషన్ పేరుతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వరప్రసాదరావు, సభ్యులు నరసింహారావు, శివరాజు,ఈశ్వర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

రమాకాంత్ సన్మానిస్తున్న కళావేదిక ప్రతినిధులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 7 : ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా పవిత్రమైనదని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్ అన్నారు. ఇటీవల పదవీ విరమణ చేసిన గోపాల్‌పేట గెజిటెడ్ హెచ్‌ఎం రమాకాంత్‌ను సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రేడియంట్ హై స్కూల్‌లో శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. కళాకారుడిగా అతని ప్రతిభ ప్రశంసనీయమని తెలిపారు. కార్యక్రమంలో జనజ్వాల, కందూరు నారాయణరెడ్డి, డీసీఈబీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, దేశ్ రాములుయాదవ్, సత్తార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ధాన్యం వెంటనే సరఫరా చేయాలి

మిల్లర్లతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

- **అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**

గద్వాల, ఫిబ్రవరి 7 : సీఎంఆర్ ధాన్యాన్ని వెంటనే సరఫరా అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మిల్లర్లకు ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీలో తన చాంబర్‌లో వానాకాలం 2024-25 ధాన్యం డెలివరీపై రైస్‌మిల్లర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ.. జిల్లాలో 37రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించామని తెలిపారు. ప్రతి రైస్ మిలుల్లో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లింగ్‌చేసి సరఫరా చేయాలని మిల్లర్లకు ఆదేశించారు. సీఎంఆర్ బియ్యం సమయానికి సరఫరా చేయడం ద్వారా పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ఆహారభద్రతలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉంటుందన్నారు. సన్నబియ్యం సమర్థవంతంగా డెలివరీ చేయాలని సూచించారు. వానాకాలం 2024-25కు సంబంధించి ఇప్పటివరకు ఇవ్వని బ్యాంకు గ్యారెంటీలను త్వరగా ఇవ్వాలన్నారు. ప్రతిరైస్ మిల్లులో నిలువఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని డీటీలకు ఆదేశించారు. సమావేశంలో డీఎస్‌వో స్వామికుమార్, జిల్లా మేనేజర్ విమల పాల్గొన్నారు.

ఆన్‌లైన్ తరగతులతోనే నైపుణ్యం

మాట్లాడుతున్న జేఎన్‌టీయూ వీసీ బాలకృష్ణారెడ్డి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 7 : ఆన్‌లైన్ తరగతులను ఉపయోగించుకొని విద్యార్థులు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలని జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ బాలకృష్ణారెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల ప్రాంత విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు ఉపయోగించుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. యూనివర్సిటీ ప్రొఫెసర్ల చేత ఆన్‌లైన్ తరగతులు చెప్పించడం ద్వారా ఆయా సబ్జెక్టులలో నిష్ణాతులైన బోధన అందుబాటులోకి రానున్నదన్నారు. ఈ బోధన వినియోగించుకొని ఉన్నతం గా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ రిజిస్ట్రర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకటనరసింహారెడ్డి, వనపర్తి ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ ఎన్వీఎస్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

వాలీబాల్ క్రీడాకారుడిని సన్మానిస్తున్న దృశ్యం

మదనాపురం, ఫిబ్రవరి 7 : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య అన్నారు. మండలంలోని జీనగరాల గ్రామంలో ఇటీవలే జరిగిన వాలీబాల్ పోటీల్లో మదనాపురం చెందిన యువకులు పాల్గొని ప్రతిభ కనబర్చి విజయం సాధించారు. దీంతో కృష్ణ య్య బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం గ్రంథాలయ ఆవరణలో క్రీడాకారులను శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడలకు పుట్టినిల్లు మదనాపురమని కొనియాడారు. గతంలో ఈ గ్రామం నుంచి వాలీబాల్లో జాతీయస్థాయిలో రాణించాలన్నారు. చెడుఅలవాట్లకు దూరంగా ఉంటు క్రీడల్లో రాణిస్తున్న యువకులను చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. ముందు మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు బాలకృష్ణ, మండలనాయకులు చాంద్‌పాషా, వెంకటేశ్‌యాదవ్, శ్రీనివాసులు, కృష్ణయ్య, లక్ష్మయ్య, భాస్కర్, మనోజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మార్కెట్ సిబ్బందిపై దుర్భాష

అయిజ, ఫిబ్రవరి 7 : అయిజ పట్టణంలోని సబ్‌మార్కెట్ యార్డులో పొట్టేళ్లు కొనుగోలు చేసుకుని వెళ్తున్న అయిజకు చెందిన నాగన్న, మహేశ్, నరేందర్‌లను మార్కెట్‌ఫీజు చెల్లించాలని సిబ్బంది కోరగా, సిబ్బందిపై దుర్భాషలాడటంతోపాటు మూకుమ్మడిగా దాడి చేసేందుకు యత్నించారని అయిజ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మార్కెట్‌కార్యదర్శి ఎల్లస్వామి తెలిపారు. గురువారం మార్కెట్‌లో సంత ఉండగా, కొందరు పొట్టేళ్లను కొనుగోలు చేసి, మార్కెట్ ఫీజు చెల్లించాలని కోరిన సిబ్బందిపై దుర్భాషలాడి అకారణంగా దాడి చేశారన్నారు. యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సైని కోరినట్లు మార్కెట్ కార్యదర్శి పేర్కొన్నారు.

ముగ్గురికి జైలు శిక్ష

అమరచింత, ఫిబ్రవరి 7 : మద్యంతాగి వాహనాలను నడిపిన కేసులో ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి ఆత్మకూర్ మున్సిఫ్ కోర్టు హాజరుపరుచగా అందులో న్యాయమూర్తి రజనీ ఇద్దరికి వెయ్యిచొప్పున జరిమానా విధించగా, మరో ముగ్గురికి ఆరు రోజుల జైలుశిక్ష విధించారని ఎస్సై సురేశ్ తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన స్థానిక విలేకరుతో మాట్లాడుతూ.. గురువారం రాత్రి మస్తీపూర్ క్రాస్‌రోడ్డువద్ద వాహనాలను తనిఖీ నిర్వహించగా, మద్యం తాగి వాహనాలను నడుపుతున్న ఐదుగురు వ్యక్తుల పై కేసునమోదుచేసి శుక్రవారం మున్సిఫ్‌కోర్టులో హాజరుపరుచడంతో జరిమానతో జైలుశిక్ష విధించారన్నారు.

వ్యక్తికి జైలు శిక్ష..రూ.5వేల జరిమానా

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 7 : అజాగ్రత్తగా వాహనం నడిపి వ్యక్తి మరణానికి కారణమై నేరం రుజువైన కారణంగా వ్యక్తికి జైలు శిక్షతో పాటు రూ.5వేల జరిమానాను శుక్రవారం మొదటి అదనపు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి శ్రీలత విధించినట్లు డీఎస్పీ వెంకటేశ్వరావు తెలిపారు. కేసువివరాలను వెల్లడిస్తూ.. వనపర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫిర్యాదుదారుడు పెద్దమందడి మండలం దొడగుంటపల్లికి చెందిన అశోక్‌కుమార్‌రెడ్డి తనతండ్రి చంద్రారెడ్డి 2015 డిసెంబర్19న రాజీవ్‌చౌక్‌లో ఉడిపి హోటల్‌లో టిఫిన్ చేసేందుకు రోడ్డు దాటుచుండగా గోపాల్‌పేట రోడ్డు వైపు నుంచి రఫీ తండ్రి దస్తగిరి డ్రైవర్ కల్లూరు గ్రామం అనంతపురం జిల్లా తనడీసీఎం ఏపీ02వి5166 నెంబర్ వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఫిర్యాదుదారుని చంద్రారెడ్డికి ఢీకొట్టడంతో బలమైన రక్తగాయాలై మృతి చెందాడని ఫిర్యాదు చేశారు. ఎస్సై హరిప్రసాద్ ఆదేశానుసారం కోర్టు డ్యూటీ అధికారి రాజశేఖర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీతాదేవి కోర్టులో వాదనలు వినించారు. నేరస్తుడిపై నేరం నిరూపణ అయినందున శుక్రవారం న్యాయమూర్తి శ్రీలత తీర్పును వెలువరించినట్లు డీఎస్పీ చెప్పారు. ఈ కేసులో నేరస్తుడికి శిక్ష పడేందుకు కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, కోర్టు డ్యూటి ఆఫీసర్‌ను డీఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

కారు అదుపుతప్పి మహిళ మృతి

కొత్తకోట, ఫిబ్రవరి 7 : కారు అదుపుతప్పి మహిళ మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని అంబర్‌పేట అయోధ్యనగర్‌కు చెందిన చంద్రమోహన్ కుటుంబ సభ్యులతో కలిసి అలంపూర్ జోగుళాంబ అమ్మవారిని దర్శించుకోవడానికి ఈనెల 2వ తేదీన బయలుదేరి వెళ్లాడు. దర్శనం పూర్తైన తరువాత తిరుగు ప్రయాణంలో ఎన్‌హెచ్44 హైవే ముమ్మళ్లపల్లి స్టేజీ దగ్గర కారు అదుపుతప్పి బోల్తా కొట్టడంతో చంద్రమోహన్ భార్య లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్సనిమిత్తం వనపర్తి ఏరియా దవాఖానకు తీసుకెళ్లారు. మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ లక్ష్మమ్మ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త చంద్రమోహన్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ తెలిపారు.

ఆదర్శ వనిత అంబేద్కర్ రమాబాయి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 7 : ఆదర్శ వనిత రమాబాయి అని మహనీయు స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాంప్రకాశ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రమాబాయి అంబేద్కర్ జయంతిని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవిపండితుడు గిరిరాజాచారి, వ్యాఖ్యత నరసింహశర్మ, నాగరాజు, బాలేమియా, వెంకటస్వామి, శివశంకర్, రఘునాథ్‌రెడ్డి, నిదర్శన్‌గౌడ్, సతీశ్ పాల్గొన్నారు.

రమాబాయి చిత్రపటానికి నివాళి

అయిజ, ఫిబ్రవరి 7 : అంబేద్కర్ రమాబాయి జయంతిని నిర్వహించారు. శుక్రవారం అంబేద్కర్‌చౌక్‌లో ప్రజాసంఘాల నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రమాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రమాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న పృథ్వీ

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- **లీడ్‌బ్యాంక్ జిల్లా అధికారి పృథ్వీ**

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 7 : ప్రజలు, విద్యార్థులు సైబర్‌నేరాలపై అప్రమత్తతతో వ్యవహరించాలని లీడ్‌బ్యాంక్ జిల్లా అధికారి పృథ్వీ తెలిపారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని ఆర్థికఅక్షరాస్యత కార్యాలయంలో మహిళ సంఘాల సభ్యులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ.. ఆర్థిక అక్షరాస్యత, బ్యాంక్ అందిస్తున్న సేవలను, ఇన్సూరెన్స్ పథకాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అలాగే బ్యాంకుల్లో పనులు కావాలంటే మధ్యవర్తులను సంప్రదించకూడదన్నారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ సురేశ్‌కుమార్, భరత్, సీఎఫ్‌ఎల్ శేఖర్‌రెడ్డి, కౌన్సెలర్ మధుకృష్ణ, రవిసాగర్, బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

ఇంటినిర్మాణం కోసం స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

గట్టు, ఫిబ్రవరి 7 : ఇందిరమ్మ నమూనా ఇంటినిర్మాణం కోసం మండల కేంద్రంలో అధికారులు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. మండలకాంప్లెక్స్ వెనుకభాగంలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ డిప్యూటీ ఈఈ నరేందర్, ఏఈ ప్రకాశ్‌ల ఆధ్వర్యంలో మార్కవుట్ ఇచ్చారు. ఒకటి, రెండురోజుల్లో నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఇందిరమ్మ నమూనా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు డీఈఈ నరేందర్ తెలిపారు.

డివైడర్‌కు ఢీకొన్న కారు..

కారు డివైడర్‌ను ఢీకొన్న దృశ్యం

అలంపూర్, ఫిబ్రవరి 7 : కారు డివైడర్‌ను ఢీ కొన్న ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకున్నది. 44వజాతీయ రహదారిపై కర్నూలు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ముందుగా వెళ్తున్న లారీని చివరి భాగంలో కారు తగలడం వల్ల అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి ప్రమాదానికి గురైంది. కారు ఉన్న వారికి ఎలాంటి గాయాలు కాలేదు.

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రష్మికారెడ్డి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 7 : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని కడుకుంట్ల పీహెచ్‌సీ డాక్టర్ రష్మికారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల వసతిగృహం, ఏ,బీ వసతి గృహల్లో విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పులతో కొన్ని సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వార్డెన్ ఆంజనేయులు, నరేందర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఈవోల సమస్యలు పరిష్కరించాలి

దామోదర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఈవోలు

మదనాపురం, ఫిబ్రవరి 7 : క్షేత్రస్థాయిలో డిజిటల్ క్రాప్ సర్వేలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏడీఏ కొత్తకోట డివిజన్‌కు శనివారం కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, అమరచింత మండలాలకు సంబంధించిన ఏఈవోలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన ట్యాబ్‌లు కాలం చెల్లడంతో వ్యక్తిగత ఫోన్లలో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని సర్వే చేస్తున్నామని, సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారం తస్కరించే అవకాశం ఉందని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళా ఏఈవోలు ఒంటరిగా మారుమూల నిర్మానుష్య ప్రాంతాలకు ఎలాంటి భద్రత లేకుండా వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సహాయకులను నియమించాలని, సహాయ వ్యవసాయ సంచాలకు దామోదర్ కు వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

వడ్డేపల్లి, ఫిబ్రవరి 7 : గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం..శాంతినగర్ నుంచి కొంకల గ్రామానికి వెళ్తున్న జూలేకల్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు రామకృష్ణ , మౌలాలి ప్రమాదాన్ని గమనించి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు.